విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

టీడీపీ గెలిచింది ...
ప్రజల అకాంక్షలు గెలవాలి : రఘురామ్

విశాలాంధ్ర - జగ్గంపేట : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అనూహ్యంగా వైసీపీ మీద గెలుపొందిందని, అయితే కూటమి మీద ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షలు గెలవాల్సివుందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల మేలు కోసం లక్షల కోట్ల రూపాయలు డిబిటి సిస్టమ్ ద్వారా లబ్ధిదారులకు అందించడమే కాకుండా, సుమారు 32 లక్షల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా విద్యా, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు జగన్ తీసుకువచ్చారని ఐనా ప్రజలు చంద్రబాబు వారి కూటమి చెప్పిన మాటలను విశ్వసించారన్నారు. ఐతే ప్రజలు అధిక పథకాలు, ఉపాధి, అభివృద్ధి లాంటి ఆకాంక్షలు నెరవేరతాయేమో అని ఆశ పడి కూటమిని గెలిపించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడుకు, వారి మంత్రివర్గ సహచరులకు, గెలుపులో కీలక పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఆలాగే జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన జ్యోతుల నెహ్రూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, 4వ సారి ఎమ్మెల్యే అయిన నెహ్రూకు మంత్రిపదవి ఇచ్చివుంటే నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడి ఉండేదన్నారు. మాజీ సీఎం జగన్ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేస్తామన్నారని, జగన్ వెంట మేము కూడా ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చిన తరువాత కూటమి ఇచ్చిన హామీలు నెరవేర్చక పోయినా, ఉపాధి, అభివృద్ధిలో వెనుకపడినా, ప్రజల పక్షాన మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అదేశానుసారం పోరాటం చేస్తామన్నారు.

నూతన సీఎంఓను కలిసిన మల్లాడి

విశాలాంధ్ర - యానాం : ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వంలో సీఎంఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం రవి చంద్రని పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా విజయవాడలో కలిశారు . గతంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన సమయంలో మల్లాడితో మంచి సాన్నిహిత్యం, స్నేహ సంబంధాలు కలిగి ఉన్నారు. బుధవారం విజయవాడలోని రవిచంద్ర నివాసంలో కలిసిన మల్లాడి శాలువాతో సత్కరించి అభినందించారు.

నాడు కొవ్వూరులో ఓటమి..
నేడు మంత్రిగా ప్రమాణం

విశాలాంధ్ర - కొవ్వూరు : నేడు చంద్రబాబు క్యాబినెట్లో పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత మంత్రిగా ప్రమాణం చేశారు. 2019 ఎన్నికల్లో కొవ్వూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మాజీ హెూం మంత్రి తానేటివనితపై సుమారు 25వేల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈసారి ఎన్నికలలో పాయకరావుపేట నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి 45000 పైగా మెజార్టీతో గెలుపొందారు. దీంతో చంద్రబాబు మంత్రివర్గంలోకి అనితను తీసుకున్నారు. ఈసారి ఆమెకు ప్రాధాన్యత ఉన్న శాఖను కేటాయించనున్నట్లు ప్రచారం

మంత్రి అనితకు అభినందనలు : చంద్రబాబుపై క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వంగల పూడి అనితను విజయవాడ నోవాటెల హెూటల్లో కొవ్వూరు నియోజకవర్గ దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమణి రామకృష్ణలు కలిసి అభినందనలు తెలిపారు.

కోనసీమ దళితులకు మొండి చేయి
బాబుపై దళిత నేతల ఆగ్రహం

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లాలో ఒక పార్లమెంట్ స్థానం, మూడు అసెంబ్లీ స్థానాలు దళితులకు రిజర్వు చేయబడి నప్పటికే చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో దళితులకు మొండి చెయ్యి చూపించారని కోనసీమ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ మోకా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు విజయానికి దళితులంతా కట్టడిగా నిలబడి జగన్ని ఓడించి తెలుగుదేశాన్ని గెలిపించినా మంత్రి వర్గంలో కీలకమైన కోనసీమ జిల్లా దళితులకు స్తానం కల్పించకపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. స్వాతంత్ర అనంతరం ఏ ప్రభుత్వం ఏర్పడిన కోనసీమలో అధిక శాతం జనాభా ఉన్న దళితులకు మంత్రివర్గాల్లో స్తానం కలిపించటం ఆనవాయితీగా వస్తోందని, చివరికి జగన్ మంత్రి వర్గంలో పినిపే విశ్వరూప్‌కి స్తానం కల్పించారని, తెలుదేశంలో సీనియర్ ఎమ్మెల్యే అయిన అయితాబత్తుల ఆనందరావుకి మరొకరికిగాని మంత్రి వర్గంలో స్తానం కల్పించకుండా కోనసీమలో లక్షలాది మంది దళితులను అవమానించారని మోకా శ్రీనివాసరావు ఆవేదన చెందారు. జగన్ ప్రభుత్వంలో 28 దళితుల సంక్షేమ పథకాలు తీసివేశారు. అన్న కోపంతో దళితులంతా కట్టకట్టి తెలుగుదేశంకి ఓట్లు వేశారని, అందువల్లే ఒకొక్కరికి భారీ మెజారిటీలు వచ్చాయని శ్రీనివాసరావు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు కోనసీమలో దళితులకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

దుర్గేష్‌కు జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ సౌజన్య అభినందనలు

విశాలాంధ్ర - పెరవలి : మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్‌కు జనసేన పార్టీ తూర్పు గోదావరి జిల్లా జాయింట్ సెక్రటరీ సౌజన్య బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గం తొలిసారి మంత్రివర్గంలో స్థానం కల్పించిన జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ కి నిడదవోలు నియోజకవర్గం తరుపున ఎన్డీఏ కూటమి తరపున అభినందలు తెలియచేసారు.

బీజేపీలోకి వైసీపీ నేత సుభాష్‌చంద్రబోస్

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఏలేశ్వరం పట్టణం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రధాన భూమిక వహించిన పైల సుభాష్ చంద్ర బోస్ బుధవారం ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఈ మేరకు విజయవాడలో బీజేపీ కార్యాలయంలో ముఖ్యనేతల సమావేశంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ నేతృత్వంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు పాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో బోస్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకి బీజేపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు.

పీజీ, డిప్లొమా, ఇన్ యోగా కోర్సు అడ్మిషన్ల గడువు పెంపు : పద్మరాజు

విశాలాంధ్ర - రాజానగరం : తమ వర్సిటీ ద్వారా శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ప్రవేశాల దరఖాస్తులకు ఈనెల 30వ తేదీ వరకు గడువు పొడిగించామని అధికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె పద్మరాజు అన్నారు. మండలంలోని నన్నయ వర్సిటీ ఈ మేరకు పత్రిక ప్రకటనను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మండలంలోని కానవరం గ్రామంలోని శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కేంద్రంలో యోగ విద్యను నేర్పిస్తున్నామని,దీనిలో భాగంగా 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పీజీ డిప్లొమా ఇన్ యోగా వన్ ఇయర్ పార్ట్ టైమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మన్నారు. దీనికి సంబంధిం చిన అడ్మిషన్స్ గడువును 30వ తేదీ వరకు పొడిగించా మన్నారు. ఆలస్య రుసుముతో జూలై 8వ తేదీ వరకు ప్రవేశ దరఖాస్తులు స్వీకరిస్తారని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సిబ్బందిని పెంచాలి
మునిపాల్ కమిషనర్‌కు ఏఐటీయుసి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపాలిటీ జనాభా క్రమక్రమంగా పెరుగుతుందని దానికి తగ్గటుగా పారిశుధ్య కార్మికుల సంఖ్య పెరగడం లేదని, దీనితో కార్మికులపై పని ఒత్తిడి పెరుగుతుందని ఎఐటియుసి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, కాకినాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మునిపాల్ కమిషనర్‌ను సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సామర్లకోట మున్సిపల్టీలో రికార్డ్ ప్రకారం 144 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని, కానీ ఇందులో 6 గురు ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్నారని మరో 6 గురు ట్రాక్టర్ డ్రైవర్‌లగా పని చేస్తున్నారని అన్నారు. ఇలా మొత్తం 21 మంది కార్మికులు పని చేయడం లేదని తెలిపారు. ఇంకా చాలా సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని మధు కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే కొత్త సిబ్బందిని నియమిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ గౌరవఅధ్యక్షులు సత్యనారాయణ, యూనియన్ అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి కిషోర్, కోశాధికారి బోడకొండ తదితరులు పాల్గున్నారు.

గోదారి ఏటిగట్టు పటిష్టతపై రైతులు ఆందోళన

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలంలోని అయినాపురం ఏటిగట్టున ఉన్న కొబ్బరి తోటలు గోదావరి వరదలకు నది గర్భంలో కలిసిపోతున్నాయని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వందలాది చెట్లు గోదావరిలో కలిసిపోయాయని ఏటిగట్లు పటిష్టతకు సంబంధించి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యానాం నియోజకవర్గంలో మత్స్యకారుల కుటుంబాల
విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

విశాలాంధ్ర - యానాం : యానం నియోజకవర్గంలోని మత్స్యకార కుటుంబాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు పుదుచ్చేరి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాన్ని ఇవ్వనుంది. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. యానాం ప్రాంతానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు 60 నుంచి 70 శాతం వరకు మార్కులు సాధించిన వారికి, 70 శాతం కంటే ఎక్కువ శాతం సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని మత్స్య శాఖ ద్వారా ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇందుకు సంబంధించిన అప్లికేషన్ కోసం యానాం మత్స్య శాఖలో అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు యానాం మత్స్యశాఖ ద్వారా దరఖాస్తు ఫారం తీసుకొని వారి వివరాలను అప్లికేషన్‌తో పాటు జతపరచవలసిన ధ్రువపత్రాలను పూర్తి వివరాలతో నింపి మత్స్య శాఖకు అందజేయవలసిందిగా తెలియజేశారు. పదవ తరగతిలో 70 శాతం కంటే ఎక్కువ సాధించిన వారికి రూ.7500లు, 60 నుండి 70 శాతం సాధించిన వారికి రూ.5000లు, 12వ తరగతిలో 70 శాతం కంటే ఎక్కువ సాధించిన వారికి రూ.15 వేలు, 60 నుండి 70 శాతం సాధించిన వారికి రూ.7వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు గడువు తేదీ (9 -7 -2024) జూలై 9వ తేదీ 2024 లోపుగా మత్స్యశాఖకు అప్లికేషన్లను అందజేయవలసిందిగా తెలియజేశారు.

అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం శివారు గొల్లల మెట్ట ప్రాంతంలో గల ఒక ఇంటిలో రహస్యంగా నిల్వవుంచిన 53 బస్తాల రేషన్ బియ్యాన్ని రాజమండ్రి విజిలెన్స్, ఏలేశ్వరం రెవెన్యూ సిబ్బంది బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ గంధం రవి మాట్లాడుతూ బియ్యం అక్రమంగా నిల్వ చేసి అమ్ముతున్న పూటా మనీంద్రను అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి 2650 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించామని అన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జగ్గంపేట ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి నిల్వ చేసామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులతో పాటు వీఆర్వోలు కె సత్యరావు, బి చిన్నారి ఉన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షుడిగా కెవిఆర్ బాబుజీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నూతన గౌరవ అధ్యక్షుడిగా కెవిఆర్ బాబుజీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గతంలో ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులుగా బత్తుల పద్దయ్య పనిచేయగా ఇటీవల కొన్ని అనివార్య కారణాలతో ఆయన మృతి చెందారు. ఈ మేరకు బుధవారం పెన్షన్‌హోమ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పద్దయ్యకు నివాళులర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి బాబుజీ ఎన్నుకున్నారు. పెన్షనర్ల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని బాబుజీ అన్నారు.

మెరుగైన సేవలందించండి ... లేదంటే చర్యలు తప్పవు
కార్యదర్శుల సమావేశంలో కమిషనర్ వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు ఆదేశించారు. స్థానిక కళాక్షేత్రంలో బుధవారం టౌన్ ప్లానింగ్, ఎమినిటీ, శానిటేషన్ సెక్రటరీలతో కమిషనర్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలను సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, పరిష్కరించాల్సిన సమస్యలు, ఇతర అంశాల విషయంలో సచివాలయ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేదన్నారు. అవసరమైతే వారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రమాణస్వీకార మహోత్సవాన్ని వీక్షించిన కలెక్టర్, ఇతర అధికారులు

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకను జిల్లా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం వీక్షించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ భరణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు బుధవారం గన్నవరం కేసరపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించిన రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షించేందుకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేశారన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలు ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 19 ఎల్ఈడీ స్క్రీన్‌లు, టీవి సెట్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జిల్లా వాసులు చూశారని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం తగిన వసతులు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీరమణి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత గంజాయికి బానిసలు కావద్దు
ఎస్పీ రాజశేఖర్

విశాలాంధ్ర - యానాం : యువత గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని యానాం ఎస్పీ రాజశేఖర్ అన్నారు. యానాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అయ్యన్న నగర్ కమ్యూనిటీహాలు వద్ద గ్రామస్తులకు, యువతకు మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్ధాలను వివరిస్తూ అవగాహన సదస్సును నిర్వహించారు. ఎస్పీ రాజశేఖర్, ఎస్ఐ శేరు నూకరాజులు వివరించారు. యానాంలో యువత గంజాయి తదితర మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నారని తమకు పిర్యాదులు వస్తున్నాయన్నారు. గ్రామపెద్దలు, ప్రతినిధులు యువత చెడు మార్గాలను అనుసరించకుండా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా కుటుంబంలో పిల్లలు ప్రవర్తన ఎప్పటికప్పుడు తల్లితండ్రులు పరిశీలించుకోవాలన్నారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలపై సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

19న హైందవ ఆధ్యాత్మిక సమ్మేళనం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ భోగిగణపతిపీఠంలో పోస్టర్ ఆవిష్కరించిన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి. హైందవం వివిధ విశ్వాసాల జీవన విధానాల సహ జీవనంతో సమ్మేళనమైన సనాతన ధర్మమని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి పేర్కొన్నారు. తాళ్ళ పాక అన్నమాచార్యుల జయంతి సందర్భంగా జూన్ 19న హైదరాబాద్ బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో భారీసందర్శకులతో హిందూ సమ్మేళనం గ్రంధావిష్కరణ జరుగుతున్న సందర్భంగా ఆధ్యాత్మిక ఉపాస కులను స్వయంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అన్నమయ్య కళాక్షేత్రం హిందూస్ ఫర్ ప్లూరలిటీ అండ్ ఈక్వలిటీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే సమ్మేళనానికి ఖదిజ్ఞాసి యోధ సాయి త్రినాథదాసు జై భారత్ జాతీయ అధికార ప్రతినిధి మల్లికావల్లభ హిందూ ప్రవంతుల ప్రతినిధులు పీఠాధిపతులు ఉపాసకులు ఆధ్యాత్మిక గురువులు సాధువులు 12రాష్ట్రాలకు చెందిన దైవాంశ ప్రముఖులు పాల్గొంటు న్నారని సంస్థ జాతీయ కార్యదర్శి రాఘవ దాసు తెలిపారు. స్వయంబువుని దర్శించి పోస్టర్ ఆవిష్కరించి హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను విజయ శంకర స్వామి అందజేశారు. ఈ సందర్భంగా పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ఆధ్యాత్మి కతఅంటే స్వార్థరహితంగా పూర్వీకులు ఆచరిం చిన భక్తితత్వంతో కూడుకున్న క్రమశిక్షణ కలిగిన జీవితమని ఆచరణలో విశాల వ్యవస్థ ఏర్పడేందుకు ఆధ్యాత్మిక సమ్మేళనాలు దోహదవుతాయని పేర్కొన్నారు.

27న ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 18వ రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 18వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 27.06.2024 తేదీన గుంటూరులో రాష్ట్ర మహాసభలో ఏర్పాటు చేశారు. కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి చేతుల బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 18వ మహాసభలను విజయవంతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ పుష్కర రావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ అనిత, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుద్దిగా. స్వామి బాబు, జిజిహెచ్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్షుడు. కట్టిమేను. మోహన్ రావు, కోశాధికారి వట్టిప్రోలు. ప్రసన్నకుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ స్వర్ణ రాజు, ఇంచార్జ్ ఛార్జ్ సార్జెంట్ ఆర్ నాని బాబు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వై. రాజబాబు, డేవిడ్ రాజు, ఎస్ రాజబాబు, జాయింట్ సెక్రటరీలు పద్మావతి, వి సత్యనారాయణ, ఎస్‌కె అలీషా, కే పండు, కె చక్రధర్ యాదవ్, కాశీ విశ్వనాథ్ మోహన్, వెంకట రమణ, ప్రశాంత్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరుతున్న పాఠ్యపుస్తకాలు

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని అరవై ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6148 మంది విద్యార్థులకి సంబంధించి పాఠ్య పుస్తకాలు ఆయా పాఠశాలలకు చేరుతున్నాయని, నేటితో పంపిణీ పూర్తవుతుందని మండల విద్యాశాఖాధికారి ఎం.రామన్న దొర చెప్పారు. మండలంలోని 15 ఉన్నత పాఠశాలలు, 46 ఎంపీపీ స్కూల్స్‌కి సంబందించి పాఠ్య,నోట్ పుస్తకాలు పం పిణీ చేసినట్లు చెప్పారు. దీనిలో భాగంగా బుధవారం పలు పాఠశాలలకు పుస్తకాలు సరఫరా చేశారు. వేసవి సెలవలు అనంతరం ఈ నెల 13నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో ప్రతి పాఠశాలల్లో స్టూడెంట్ కిట్స్‌తో పాటు ఇతర వస్తువులన్నీ పాఠశాల వారీగా పంపిణీ చేశామన్నారు.నేటినుండే ప్రతి విద్యార్థికి స్టూడెంట్స్ కిట్లు అందించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఇప్పటికే ప్రధానోపాధ్యాయులుకి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అలాగే యూనిఫామ్ బ్యాగులు, షూస్ తమ కార్యాలయం స్టాక్ పాయింట్ వద్దకు రాగానే పంపిస్తామని తెలిపారు.

ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక సాంబమూర్తి నగర్‌లోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా శిశు, మహిళా సంక్షేమ శాఖ ప్రవీణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా బియివియల్ నాయుడు మాట్లాడుతూ ఈ రోజున 22వ బాల కార్మికుల వ్యతిరేఖ దినోత్సవం జరుపుకుంటున్నామని, దీని ముఖ్య ఉద్దేశ్యం బాల కార్మికుల నిర్మూలన అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ బాల కార్మికులు తమ జీవితాలనే కోల్పోతున్నారని, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, పేదరికం దీనికి మూలకారణం అని, అలాగే చదువు యొక్క అవసరం, ఆవశ్యకత తెలియకపోవడం కూడా బాల కార్మికులు పెరుగుదలకు కారణమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కె ప్రవీణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడా హెల్ప్‌లైన్ నెంబర్స్ '1098' మరియు '181' అవగాహన ఉండాలని తెలిపారు, ఎటువంటి ఆపదలు వచ్చిన సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్స్‌ను సంప్రదించవచ్చని ఆమె అన్నారు. బాలకార్మికులను అలాగే బాల్యవివాహాలను అరికట్టాలంటే విద్యార్థులకు కనీస అవగాహన సదస్సులు అవసరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగ శ్రీకాంత్, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సత్యవతి, ఎన్ఎస్ ఎస్ వలంటీర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మున్సిపాలిటీకి చెందిన "జామియా మసీదు అమలాపురం" తాలూకు పంజా కాంప్లెక్స్‌లో గల షాపును రెండు సంవత్సరములు కాలానికి వేలంపాట ద్వారా లీజుకు ఇచ్చుటకు స్టేట్ వక్ఫ్‌బోర్డు వారు ఆదేశించియున్నారు. కావున సదరు షాపు ది.20-06- 2024వ తేదీన లక్ష్మీవారం రోజున మధ్యాహ్నం గం.3-00లకు వేలం వేయుటకు నిశ్చయించినారు. గాన వేలం పాటలో పాల్గొనువారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసిందిగా కోరుచున్నాను.
సెల్ నెం : 9440351870

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్‌బోర్డ్,
అమలాపురం

గ్రామపంచాయితీ కార్యాలయం - ఆలమూరు
ఆలమూరు మండలం

రి.క.నెం.06/2024 — **టెండరు నోటీసు** — తేది : 11-06-2024

ఆలమూరు మండలం, ఆలమూరు గ్రామపంచాయితీకిగాను ఈ దిగువ తెల్పిన ప్రకారం గలవి సరఫరా చేయుటకుగాను ఈ దిగువ సంతకము చేయబడినవారిచే గాని, వారిచే అధికారము ఇవ్వబడిన వారిచేగాని గ్రామపంచాయితీ కార్యాలయము నందు ది. 18-06-2024వ తేదీ మంగళవారం రోజున మధ్యాహ్నం గం. 1-00 వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే తేదీన మధ్యాహ్నం గం.2-00లకు హాజరైయున్న టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండరుదార్లు ముందుగా టెండరు ధరావత్తు చెల్లించి, రశీదు టెండరునకు జతపర్చి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ధరావత్తు
1.	2024-25 సం॥నకు ప్రజారోగ్యపారిశుద్ధ్య సామాన్లు సరఫరా	రూ.500.00
2.	2024-25 సం॥నకు చేతిపంపు సామాన్లు, విడి భాగములు పి.డబ్ల్యు.ఎస్.స్కీమ్ సామాన్లు విడి భాగములు సరఫరా, ఎలక్ట్రికల్ విడిభాగములు సరఫరా	రూ.500.00
3.	01-04-2024 నుండి 31-3-2027 వరకు ప్రజారోగ్య పారిశుద్ధ్య పనులు నిమిత్తం డ్రయిను క్లీనింగు పనులకు 6మంది, స్వీపరు పనులకు 8మంది, పారిశుద్ధ్య ట్రాక్టరు డ్రైవరు 2 పోస్టునకు. స్వచ్ఛ సంకల్పం మినీవేన్ డ్రైవరు 1 పోస్టునకు	రూ.100.00 ఒక్కొక్కరికి
4.	01-04-2024 నుండి 31-3-2027 వరకు శానిటరీ మేస్త్రీ సేవలు నిమిత్తం 2 వ్య చేతిపైపులు రిపేర్లు నిమిత్తం 1 వ్యక్తి, బోరు ఆపరేటర్ సేవలు నిమిత్తం 2 మందిని ఆర్.డబ్ల్యు.ఎస్. పైపులైను లీకుల ఆపరేటర్ సేవలు నిమిత్తం 1 వ్యక్తి	రూ.100.00 ఒక్కొక్కరికి

షరా :- 1. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. 2. గ్రామపంచాయితీ నిధుల లభ్యత మేరకు చెల్లింపులు జరుపబడును. 3. సదరు టెండర్లు వాయిదా వేయుటకుగానీ, రద్దుపరచ్చుటకు గానీ గ్రామపంచాయితీకి పూర్తి అధికారము కలదు.

నేలపూడి లావణ్య, సర్పంచ్, గ్రామపంచాయితీ-ఆలమూరు
కె.సంజీవరెడ్డి, కార్యదర్శి, గ్రామపంచాయితీ-ఆలమూరు

టెండర్ల గోల్‌మాల్

- అభివృద్ధి పేరిట అవినీతికి అడ్డగా మారుతున్న కొవ్వూరు మున్సిపాలిటీ
- నిబంధనలకు విరుద్ధంగా కౌన్సిల్ ఆమోదం?

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మున్సిపాలిటీలో టెండర్ల విషయమై పెద్ద ఎత్తున గోల్మాల్ జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వున్న పాలకవర్గంలో ఈ తప్పిదాలు భారీ స్థాయిలో జరుగుతున్నాయని అయి నా ప్రతిపక్ష టీడీపీ పట్టించుకోవడంలేదని పలు వురు విమర్శిస్తున్నారు. గతంలో మున్సిపల్ పాలకవర్గాలు లక్ష రూపాయల వరకు విలువైన పనుల టెండర్లను సైతం మున్సిపల్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ప్రదర్శించి టెండర్లను పిలిచేవారు. ఈ పాలకవర్గం వచ్చిన దగ్గరనుంచి తమ ఇష్టారాజ్యంగా అభివృద్ధి పనుల టెండర్లలో నిబంధనలను గాలికి వదిలేస్తున్నారని తెలుస్తోంది. దీనికి కారణం మున్సిపాలిటీలోనూ రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండ దంతో వీరు ఆడింది ఆట పాడిన పాటగా కొన సాగుతుంది. అయితే ఈ దురాగతాలను ప్రతిపక్ష పార్టీ టీడీపీ చాలా కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తిన ఫలితం మాత్రం కాన రావటం లేదు. దీంతో ప్రతిపక్షం ప్రేక్షక పాత్ర పోషిస్తూ విఫలం అయిందా అన్న సందేహాన్ని కాంట్రాక్టర్లు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పాలకవర్గం తమకు ఇష్ట మైన వారికి జిల్లాకు సంబంధం లేకపోయినా నామినేషన్ పద్ధతిన పనులను కేటాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం మారి నందున ఇప్పటికైనా నిబంధనలను పాటిస్తారని కొంతమంది కాంట్రాక్టర్లు ఆలోచిస్తున్నారు. అయితే జరిగిన ఈ టెండర్లు గోల్మాల్పై ఇటీవల ఆర్డిగా నియమితులైన నిజాయితీపరుడు నాగ నరసింహారావు గతంలో కొవ్వూరు మున్సిపాలిటీలో కమిషనర్‌గా పని చేస్తున్నందున ఆయన ప్రత్యేక దృష్టి సారించి కొవ్వూరు మున్సిపాలిటీలో విషయంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చంద్రబాబు, పవన్‌ల ప్రమాణోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన ఆలమూరులో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్, వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. చంద్రబాబు, పవన్ ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించి, భారీ కేకులు కట్ చేసి బాణా సంచా కాల్పులతో జై తెలుగుదేశం, జై జనసేన అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే జొన్నాడ గ్రామంలో స్థానిక టిడిపి నాయకుల నేతృత్వంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాల్లో అయితే ఎల్ఈడి స్క్రీన్లు ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేసి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొత్తపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రిగా పవన్ కళ్యాణ్, మంత్రివర్గ ప్రమాణ స్వీకారం తిలకించేందుకు కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపంలో మండల కూటమి నాయకులు స్క్రీన్ ఏర్పాటు చేశారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో చప్పట్లతో కేరింతలతో హాల్ మారు మ్రోగిపోయింది. బాణా సంచా పేల్చి హోరెత్తించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంతంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, రెడ్డి రామకృష్ణ, ఆలపాటి కృష్ణమూర్తి, గుబ్బల మూర్తి, ముద్రగడ సుబ్బారావు, విల్ల మారుతి, సలాది చిన్ని, నిమ్మకాయల చిన్న, ముద్రగడ పని, కొప్పిశెట్టి వాసు, బూసి విష్ణు, తమ్మన సాయి ప్రసాద్, ఘోళపు రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మునిసిపల్ ఉద్యోగుల సంబరాలు

కాకినాడ : రాష్ట్రంలో చంద్ర బాబునాయుడు నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. బుధవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పిఆర్సీ, బకాయిలు, సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జాన్ పాల్, శ్రీధర్, అయోధ్యరాం, రామ మోహన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం మండలంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమం జివికె ఫంక్షన్ హాల్లో ఎంపిడిఓ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ఈ ప్రసారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో గల అధికారులు, నాయకులు, ప్రజలు వీక్షించారు. అలాగే సిఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రిగా కొణిదల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తుండగా హల్ అంతా చపట్లతో మారు మ్రోగిపోయింది. అనంతరం టీడీపీ సినియల్ నాయకులు గద్దం తిమ్మారావు, గద్దె వెంకటకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఒకరి ఒకరు పంచుకొంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దీనితోపాటు రఘుదేవపురం గ్రామ పంచాయితీ ఆవరణలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు కంద్రు శ్రీనివాసరావు చుండ్రు సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, పెద్ద ఎత్తున భానాసంచ కాలుస్తూ తమ కూటమి విజయం పై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే సిఎం నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు మొదలు అయాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెలసన్ పాల్ బాబు, ఏ ఓ గోపాల్, సీనియర్ అస్టిటంట్ శ్రీనివాస్, సర్పంచ్ సంగస చినపొసియ్య, పోలిన కృష్ణ, అవిస్వామీ, ఫనమ్మ, దూలం కృష్ణ, దాసరి రమేష్, కవల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంబరాన్ని తాకిన కపిలేశ్వరపురం టిడిపి, జనసేన, బిజెపి సంబరాలు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురంలో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడంతో పాటు ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, ప్రమాణ స్వీకారం ఉత్సవాన్ని పురస్కరించుకుని కపిలేశ్వరపురంలో కూటమి కార్యకర్తలు, నాయకులు అభిమానులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక పెద వంతెన వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహంనకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా కేక్ కట్ చేసి, బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే అంగర గ్రామం పంచాయతి వద్ద జిల్లా కలెక్టర్ అదేశాలుతో ఎల్ఈడి తెర ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. అధిక సంఖ్యలో అంగర గ్రామస్తులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంను తిలకించారు. కపిలేశ్వరపురం గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంగర గ్రామంలో కార్యదర్శులు సుబాకర్, కామేశ్వర రావు పాల్గొన్నారు.

కాట్రేనికోన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ప్రమాణ స్వీకారం చేయడం, చంద్రబాబు మంత్రి వర్గంలో రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్‌కు స్థానం కల్పించడం పట్ల బుధవారం శెట్టిబలిజ వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్, జై బుచ్చిబాబు, జై వాసంశెట్టి సుభాష్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాట్రేనికోన గేట్ సెంటర్లో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, సుందరయ్య, కొప్పిశెట్టి మహేష్, కే జ్ఞాన సందీప్, వాసంశెట్టి మధు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిషత్ సమీపంలోని కళ్యాణ్ మండపం వద్ద భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని లైవ్లో చూపించారు. పెద్ద ఎత్తున స్థానికులు ఈ కార్యక్రమాన్ని తిలకించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

అల్లవరం : ఎన్డీఏ కూటమి ప్రమాణ స్వీకారం సందర్భంగా అల్లవరం మండలంలో ప్రజలు విజయోత్సవాలతో ఉన్నారు. బుధవారం అన్ని గ్రామాల్లోని టిడిపి, జనసేన, బిజెపి అభిమానులు గ్రామాల్లో పలుచోట్ల ఎల్సిడిలు ఏర్పాటు చేసి, భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, విజయోత్సవాల్లో పాల్గొన్నారు. మంత్రివర్గంలో రామచంద్రపురం ఎమ్మెల్యేగా గెలిచిన వాసంశెట్టి సుభాష్‌కు మంత్రి పదవి రావడంతో గంధం పల్లంరాజు సుభాష్ ఫ్లెక్సీలు భారీగా ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో కేకులు కట్ చేసి బాణాసంచా కాల్చి వారి అభిమానం చాటు చేసుకున్నారు.

దేవరపల్లి : విజయవాడలో ప్రమాణ స్వీకారం సందర్భంగా దేవరపల్లిలో బుధవారం ఉదయం 11 గంటల 27 నిమిషాలకు మంత్రివర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం నేతలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రమాణ స్వీకార కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షుడు గద్దె సుబ్రమణ్యం యాగంటి సాయిబాబు కరుటూరి శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఐదు సంవత్సరాలుగా రాక్షస నిరంకుశ పాలన చూశారని ఇకపై ఇటువంటి కష్టాలు లేని రామ రాజ్యపాలన చూస్తారని తెలిపారు ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి లక్ష్మీపతి రాజు కరుటూరి బాలాజీ సింహాద్రి రామకృష్ణ వరుణ్ కడియం సత్తిబాబు కొండపల్లి నాగేశ్వరరావు జేష్ట పండు నడింపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారం

ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎంపీడీవో మేరీ రోజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా కొణిదల పవన్ కళ్యాణ్‌తో పాటుగా పలువురు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం ప్రత్యక్ష ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని వీక్షించారు. 11: 27 నిమిషాల సమయంలో నారా చంద్రబాబు నాయుడు అనే నేను అంటూ బాబు ప్రమాణం కొనసాగింది. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయం కానీ, పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూర్చుతానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ ప్రమాణం ఆచరించారు. అనంతరం, చంద్రబాబును హత్తుకున్న ప్రధాని మోడీ అభినందించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోపాలపురం : నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయించిన మేరకు ఘనంగా నిర్వహించారు. బుధవారం 11 గంటల 27 నిమిషాలకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి మహిళలు యువకులు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ పై ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రిగా ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్, మంత్రులు గా అచ్చం నాయుడు, నారా లోకేష్ వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, బండి సంజయ్, నితిన్ ఘట్కారి, తోపాటు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు రాజమండ్రి పార్లమెంటరీ ఎంపీ పురందేశ్వరి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు హాజరయ్యారు.

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - కొత్తపేట : స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తపేటలో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాకె పెద్దిరాజు తెలియజేసారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరంలో 8 సింగిల్ మేజర్ ప్రోగ్రామ్‌లలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. బిఎ (ఎకనామిక్స్), బిఎ (పొలిటికల్ సైన్స్), బికాం. (జనరల్), బికాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బియస్సీ (మాథమేటిక్స్), బియస్సీ (కెమిస్ట్రీ), బియస్సీ (కంప్యూటర్ సైన్స్), బియస్సీ (జువాలజీ) కోర్సులు అందుబాటులో ఉనాయన్నారు. పై కోర్సులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేస్తామని తెలిపారు. అర్హులైన విద్యార్థినీ విద్యార్థులందరికీ ప్రభుత్వ స్కాలర్ షిప్‌లు అందజేస్తామని తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీ, నూతన కంప్యూటర్ ల్యాబ్, జిమ్ సౌకర్యం మొదలగు అన్ని సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయని ఆయన తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ కావలసిన విద్యార్థులు రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ మార్క్స్ లిస్ట్, టిసి, స్టడీ మరియు పదో తరగతి మార్కు లిస్ట్ ఒరిజినల్, ఫోటోస్టాట్ కాఫీలను తీసుకు రావాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ : 9704302775, 9849711253.

ఆర్టీసి కాంప్లెక్స్‌లోకి దూసుకుపోయిన బస్సు మహిళకు గాయాలు

విశాలాంధ్ర - జగ్గంపేట : ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనికి బస్సు దూసుకుపోయి బీభత్సాన్ని సృష్టించింది. వివరాల్లోకి వెళితే సామర్లకోట మండలం గొంచాల గ్రామనికి చెందిన మోర్త సుబ్బయమ్మ బుధవారం జగ్గంపేట ఆసుపత్రికి వచ్చి తిరిగి ప్రయాణమై ధర్మవరం వెళ్ళేందుకు బస్సు కోసం కాంప్లెక్స్‌లో వేచి ఉంది. ఐతే ఏలేశ్వరం నుండి రాజమహేంద్రవరం వెళ్ళే బస్సు వచ్చి రావడంతోనే కాంప్లెక్స్ ప్లాట్ ఫాం ఎక్కేసింది. డ్రైవర్ అజాగ్రత్తతో కాంప్లెక్స్ లోనికి ధూసుకుపోయి ముందు నిలుచున్న సుబ్బయమ్మ కాలుపైకి బస్సు చక్రం ఎక్కింది. దీంతో కాలు నుజ్జునుజ్జు అయ్యింది. స్థానికులు హైవే అంబులెన్స్‌కు సమాచారం అందించినా ఆలస్యం కావడంతో ఆటోలో జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. సిహెచ్‌సి వైద్యులు ప్రణీత్ ప్రథమ చికిత్స చేసి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. ఈ మేరకు జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - అనపర్తి : వైసీపీలోని ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన మండల పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సహనంతో ఉంటూ వైఎస్ఆర్సిపి పార్టీని గ్రామాల్లో, నియోజకవర్గ స్థాయిలో ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఓటమి శాశ్వతం కాదని, గెలుపు కోసం ముందుకు సాగుతూ మన వంతు ప్రయత్నం చేస్తూ ప్రతీ గ్రామంలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. ప్రతి గ్రామంలో వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఒకరికొకరు కలిసిమెలిసి వచ్చే ఆపదలను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), నల్లమల్లి మురళ, సత్తి సూరా రెడ్డి, సత్తి వెంకట రెడ్డి సత్తి రామారెడ్డి, పులగం బుల్లి రెడ్డి, కర్రిదాసు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణస్వీకార వీక్షణకు 9 చోట్ల ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు

విశాలాంధ్ర - కాకినాడ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవాన్ని నగరపాలక సంస్థ వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రజలు వీక్షించారు. స్థానిక కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ జె వెంకటరావు, ఇతర అధికారులు సీఎం ప్రమాణస్వీకార మహోత్సవాన్ని తిలకించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో తొమ్మిది ప్రాంతాల్లో ప్రజలు తిలకించేందుకు వీలుగా ఈ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కమ్యూనిటీహాల్స్, ముఖ్యకూడళ్ళలో వీటిని ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వీలుగా ప్రత్యేక అధికారులను కూడా నియమించి స్థానికంగా విస్తృత ప్రచారం చేశారు. ఆ మేరకు కమ్యూనిటీహాల్స్, ఇతర ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, ఎస్ఈ పి సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, కార్యదర్శి ఎం ఏసుబాబు, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, డీసీపీ హరిదాసు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఈఈలు, డిఈలు, ఏఈలు, నగరపాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

శిఖం ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ విజేత అంబేద్కర్ లెవన్స్

విశాలాంధ్ర - యానాం : యానాం నియోజవర్గంలో పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిఖం ట్రోఫీ క్రికెట్ 2024 టోర్నమెంట్ విజేతగా అంబేద్కర్ లెవన్స్ విన్నర్లు గాను, నాగాలాన్స్ రన్నర్స్‌గాను నిలిచింది. స్థానిక మెట్టకుర్రు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఈటోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న మ్యాచ్లల్లో బుధవారం అంబేద్కర్ లైవన్స్ నాగా లన్స్ మధ్య ఫైనల్స్ పోటీ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన 182 పరుగులు చెసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన నాగాలన్స్ 110 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. అదేవిధంగా తృతీయస్థానంకు కెవిఆర్- అగ్నిలైన్స్ మధ్య జరిగిన పోటీలో కెవిఆర్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా యానాం పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రాజశేఖర్లు పాల్గొని విజేతలకు, రన్నర్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ పోటీలను యానాం క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి రమేష్, కె సుబ్బరావు, చిట్టి, ప్రసాద్, ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధి పి సుమన్, సత్యం, జయచంద్ర, సత్యనారాయణ, ప్రసాద్, చింతా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వారసత్వాన్ని రక్షించుకునేందుకే హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర - జగ్గంపేట : హిందూ మతంలోని లోపాలను, మౌఢ్యాలను సంస్కరించుకొని ద్వేషానికీ, అసమానత్వాలకి చోటులేని మహోన్నత హిందూ వారసత్వాన్ని రక్షించుకునేందుకే హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి, హెచ్‌పిఈ జాతీయ అధ్యక్షులు సాధు త్రినాథదాస్ వెల్లడించారు. ఈ నెల 19న హైదరాబాద్‌లో జరుగనున్న హిందూమతం సమ్మేళనం పోస్టర్లను, కరపత్రాలను జగ్గంపేట మండలం మల్లిసాల శివారు ఆశ్రమం వద్ద బుధవారం యోగి సిద్దరామయ్య స్వామీజీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయశంకర స్వామి మాట్లాడుతూ విద్వేషం, అసహనం, అసమానత్వం, సంకుచితత్వం లాంటివేవీ హిందూ మతంలో లేవన్నారు. సహిష్ణుత, శాంతియుత సహ జీవనమే హిందూ మత ఆచరణ అన్నారు. త్రినాథ దాస్ మాట్లాడుతూ ఎంతో విశాల భావన కలిగిన హిందూ మతాన్ని ఒక సంకుచిత చట్రంలో ఇరికించేందుకు కొన్ని మతోన్మాద సంస్థలు నిరంతరం ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హెచ్‌పిఈ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ రాఘవదాసు, జైభారత్ జాతీయ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి యోధ మల్లికావల్లభ, జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ సత్యనారాయణ గోల, జైభారత్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సునీల్ పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడు గబ్బర్ సింగ్ ఆధ్వర్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రమైన ఆత్రేయపురం రావిచెట్టు అల్లూరి సెంటర్‌లో నూతన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షుడు గబ్బర్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో భారీ బాణా సంచా కాల్పులతో, జై చంద్రబాబు, జై బండారు సత్యానందరావు, జై తెలుగుదేశం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

బాధిత కుటుంబానికి అండగా నిలుద్దాం ..

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : బాధిత కుటుంబానికి అండగా నిలబడి బోరా చిన్న రమణ రెడ్డికి కఠినమైన శిక్ష పడే వరకు గ్రామస్తులు కలిసి కట్టుగా పోరాడాలని మీకు అండగా సీపీఎం పార్టీ ఉంటుందని ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు జి బేబీ రాణి, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమల్ల పద్మ బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. బుధవారం అమరవల్లి గ్రామంలో గ్రామస్తులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవల్లి గ్రామనికి చెందిన బోరా కనకదుర్గ మరణం ఆత్మహత్య కాదని హత్యని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకపోవడంతో ఆ సమస్యను సిపిఎం పార్టీ దృష్టికి తీసుకురావడంతో బాధితులకు అండగా ఉండి ధర్నాలు పాల్గొనడం జరిగిందన్నారు. ఆమె చనిపోయే 15 రోజుల ముందు దేవి ఫిష్ ఫిష్ రొయ్యల పరిశ్రమ వద్దకు వెళ్లి కొట్టడం జరిగిందని తెలిపారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేయకపోవడంతో అసభ్యకరమైన వీడియో చిత్రాలను గ్రామంలో ఉన్న యువతకు పంపించి మానసిక ఒత్తిడి తీసుకు వచ్చాడని అన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జై బాబు, సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, కాళ్ల నాగేశ్వరరావు, గ్రామస్తులు బివివిఎస్ రెడ్డి, గౌరీ కుమారి, బిఎస్ఎన్ రెడ్డి బి మణికంఠ, జి కావేరి, ఆర్ రామకృష్ణారెడ్డి, కే లక్ష్మణ్ రెడ్డి, బి సత్యనారాయణ రెడ్డి, ఆర్ కేసు కుమారి, బి నాగిరెడ్డి, డి నాగిరెడ్డి ఉన్నారు.

వైసీపీ నాయకులు, కార్యకర్తల దాడులపై లీగల్‌సెల్ గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో ఫిర్యాదు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఇటీవల ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిశాక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి పలివేల నాగేంద్ర రాజు పేర్కొన్నారు. కొద్ది రోజులుగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై వరస దాడులపై గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాగేంద్ర రాజు మీడియాతో మాట్లాడుతూ ఏపీలో ఎన్నికల ఓట్ల లెక్కింపులో గెలిచిన టీడీపీ, జనసేన కూటమి వైఎస్సార్ సీపీ నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో కూటమి దాడులకు తెగబడుతున్న ఘటనలు ప్రతి ఒక్కరూ చూస్తున్నారని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కొందరు అల్లరి మూకలు రాజకీయ నేతల సహకారంతో జరిపే దాడులతో నియోజకవర్గంలో అశాంతి, అల్లర్లకు నిలయమైందని పేర్కొన్నారు. గత వారం రోజులుగా అన్ని నియోజకవర్గంలో పలు దాడులు చోటు చేసుకుంటున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడటం ఒక ఎత్తైయితే, మళ్లీ గాయపడిన వారిపైనే తప్పుడు ఫిర్యాదులను ఇస్తున్నారని వివరించారు. వాహనాలు, ఇళ్లు ధ్వంసం చేసి మరణాయుధాలతో దాడులకు తెగబడుతున్నానని అన్నారు. దీంతో అనేక మంది బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. అంతేగాక ప్రజలను రెచ్చగొట్టి అల్లర్లను సృష్టించేలా కొందరు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. సచివాలయాలు, శిలాఫలకాలను ధ్వంసం చేసి భయానక వాతావరణం సృష్టించడం షరామాములుగా మారిందని చెప్పారు. అసాంఘిక శక్తులను నియంత్రించాల్సిన అవసరం పోలీస్ శాఖపై ఉందని వివరించారు. నియోజకవర్గంలో అశాంతి సృష్టిస్తున్న అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని కోరారు. లేనిచో ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. వైసీపీ లీగల్ సెల్ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్‌చార్జి నాగేంద్రరాజు అన్నారు.

ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసిన ఎంపీడీవో కృష్ణమోహన్

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకార విజ యోత్సవాలు అల్లవరం డిస్కో వంతెన దగ్గర ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అధికారులకు ప్రమాణ స్వీకారం చూపుతున్న ఎంపీ డీవో కృష్ణమోహన్. బుధవారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలో ఉన్న ప్రభుత్వ అధికారులకు కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయడంతో అధికారులందరూ వచ్చి వీక్షించారు. ఈ కార్యక్రమంలో అలవరం తహశీల్దార్ సునీల్, పలువురు ఉన్నారు.

కాకినాడలో మొదటి స్టోర్ ఎత్నిక్ వేర్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ: భారతదేశపు ప్రముఖ ఈవెనింగ్ అకేషన్ వేర్ బ్రాండ్ అయిన సోచ్, కాకినాడలో తమ స్టోర్ ను ప్రారంభించింది. కాకినాడలో సోచ్‌కు ఇది మొదటి స్టోర్ కాగా, రాష్ట్రంలో 11వది. ఫ్యాషన్ పరంగా ముందున్న వ్యక్తులకు తమ అసాధారణమైన ఎత్నిక్ వస్త్ర కలెక్షన్ల ను అందిస్తోంది. దాదాపు 1152 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రామ కృష్ణారావు పేటలో ఉన్న ఈ కొత్త స్టోర్ ఆకర్షణీయమైన షాపింగ్ అనుభ వాన్ని అందిస్తుంది. ఎత్నిక్ దుస్తులలో నాణ్యత, శైలి సోచ్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ, అనేక రకాల చీరలు, చురీదార్ సెట్‌లు, డ్రెస్‌లు, కుర్తీలు, లెహంగాలు మరియు ఫ్యూజన్ వేర్‌లను ఇక్కడ అందిం చనున్నారు. సోచ్ ఆపెరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు వినయ్ చట్లాని మాట్లాడుతూ "కాకినాడలో ప్రవేశించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లో మా కార్యకలాపాలను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తు న్నాము. ఫ్యాషన్ ప్రియులకు అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందించాలనే మా నిబద్ధతను ఈ కొత్త స్టోర్ నొక్కి చెబుతుంది" అని అన్నారు

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కేఎస్ జవహర్

విశాలాంధ్ర - కొవ్వూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్. ప్రమాణ స్వీకారం చేసిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం అయిపోయిన తర్వాత గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఏపీ నూతన సీఎం చంద్రబాబుకు పుదుచ్చేరి సీఎం అభినందనలు

విశాలాంధ్ర - యానాం : ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని తెలుపుతూ అభినందన లేఖను పుదు చ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగసామి పంపారు. ఈరోజు ప్రారంభమయ్యే ఆంధ్రప్రదేశ్ చరిత్ర కొత్త అధ్యాయం రాష్ట్ర అభివృద్ధితో ప్రజలు ఆనందంతో ఉండాలని తాను ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ముఖ్య మంత్రితో పాటు మంత్రివర్గ సహచరులకు సీఎం రంగసామి శుభా కాంక్షలు తెలిపారు.

బాల కార్మిక నిర్మూలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : సమాజంలో బాల కార్మిక నిర్మూలన మన అందరి బాధ్యత అని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుగత శివ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో జరిగిన మండల న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు బాల బాలికలతో పనిచేయిస్తే చట్టరీత్యా నేరస్తులు అవుతారన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొంగులూరి మధుబాబు మాట్లాడుతూ కర్మాగారాల్లో, హోటల్లో, ఇళ్లల్లో బాలభాలికలతో పని చేయిస్తున్నట్లు ఎవరి దృష్టి కైనా వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, వారిని అధికారులే తీసుకెళ్లి పాఠశాలలో చదివించడంతో పాటు, యజమానులు కఠినంగా శిక్షించే అవకాశం ఉందని అన్నారు. మరో న్యాయవాది అవసరాల దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ముఖ్యమైనది బాల బాలికలు విద్యా హక్కు అని వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఇటీవల మానవ అక్రమ రవాణా పెరిగిపోయిందని దీనికి బాలికలు భవిష్యత్తు కోల్పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విషయాల్లో ఎవరికైనా అవసరం అయితే మండల లీగల్ సర్వీస్ అథారిటీ సంప్రదించి ఉచితంగా న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుసుమంచి సూర్యప్రకాశరావు, కోర్ట్ సిబ్బంది శ్రీలక్ష్మి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.